జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం 30-9-2025


కరీంనగర్ : బతుకమ్మ సంబరాలను వైభవంగా ఆడపడుచులు బతుకమ్మలు పేర్చి ఘనంగా నిర్వహించారు..తంగేడు గునుగు పూలు బంతిపూలు పట్టుకుచ్చులు వివిధ రకాల ప్రకృతి పూలతో పేర్చిన బతుకమ్మలతో ఆడపడుచులు ఆధ్యాత్మికతను చాటారు.బతుకమ్మలో గౌరమ్మను ఉంచి పాటలు పాడి ఆటలు ఆడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటలో మహిళలు తమ కష్టసుఖాలు ప్రేమ స్నేహ బంధం ఆప్యాయతలు భక్తి భావం చరిత్ర పురాణాలు మేలవించాయి.ఎంగిలిపూల బతుకమ్మలతో మొదలైన సందడి సద్దుల బతుకమ్మ వేడుకలతో ముగిశాయి. తీరోక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో పురవీధులు పూలవనంగా మారాయి. మహిళలు యువతులు చిన్నారులు నూతన వస్త్రాలను ధరించి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆటలు ఆడి పాటలు పాడడంతో పిల్లలు పల్లెలు పట్టణాలు మరుమోగాయి.. కుల మతాలకతీతంగా జరుపుకున్న పండుగ ఆత్మీయతకు అద్దం పట్టాయి.. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.



వివరాలు
లోపలి పేజీల్లో..





# ఉయ్యాల.. ఉయ్యాలో..

అంబరాన్నంటిన
సద్దుల బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ పాటలతో..
ఆడిపాడిన మహిళలు

## స్థానిక" సమరానికి బీజేపీ సై.

**ఢిల్లీలోనే కాదు.. గల్లీ గల్లీలోనూ కాషాయ జెండా ఎగరేయబోతున్నాం**

**కరీంనగర్, సిరిసిల్ల జడ్పీ పీఠాలను కైవసం చేసుకుంటాం**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి బీజేపీ సిద్ధంగా ఉందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. "నాకు రాజకీయ జన్మనిచ్చిన కరీంనగర్ పార్లమెంట్ ప్రజల కోసం, కాషాయ జెండాను నమ్ముకున్న నా కార్యకర్తలను గెలిపించడం కోసం ఢిల్లీ ఎన్నికల్లోనే కాదు... గల్లీ ఎన్నికల్లోనూ కొట్లాడేందుకు నేను సిద్ధం. స్థానిక సమరంలో ఈసారి బీజేపీ కొత్త చరిత్రను లిఖించబోతోంది.

మిగతా 9లో...

## నిబంధనల ప్రకారం
## భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

3



# సమాజంలో శాంతి స్థాపనకు మీడియా పాత్ర కీలకం

- శాంతి భారతీయుల సహజధర్మం.. - రాజస్థాన్ గవర్నర్ హరిభావు బాగడే
- బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో నేషనల్ మీడియా కాన్ఫరెన్స్




**జమ్మికుంట, సెప్టెంబర్29 (ప్రజాజ్యోతి):** అబూ రోడ్(రాజస్థాన్) సమాజంలో శాంతి స్థాపనకు, ఐక్యత, విశ్వాసాన్ని పెంపొందించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని రాజస్థాన్ గవర్నర్ హరిభావు బాగడే పేర్కొన్నారు. బ్రహ్మకుమారీస్ మీడియా వింగ్ ఆధ్వర్యంలో మౌంట్ అబులోని అబు రోడ్‌లో జరిగిన నేషనల్ మీడియా కాన్ఫరెన్స్-25కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కాన్ఫరెన్స్‌ను ప్రారంభించి ప్రసంగించారు. నాలుగు రోజుల పాటు జరిగిన ఈ కాన్ఫరెన్స్‌లో దేశ నలుమూలల నుంచి వచ్చిన 500 మందికి పైగా జర్నలిస్టులు, పత్రికల సంపాదకులు, ప్రతినిధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్, రేడియో, డిజిటల్ మీడియా వారు పాల్గొన్నారు. హరిభావు బాగడే మాట్లాడుతూ..మీడియా ప్రజాస్వామ్యపు నాలుగో స్తంభమని చెప్పారు. ప్రజాస్వామ్యం భారతీయుల రక్తంలో ఉందని వెల్లడించారు. కులంపైన కాకుండా జాతీయ దృక్పథం, ఆలోచనల ప్రాతిపదికపైన ఎన్నికలు జరిగితే ప్రజాస్వామ్యం మరింత బలోపేతమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ విషయమై మీడియా దృష్టి సారించాలన్నారు. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వం, పర్యావరణ పరిరక్షణపై స్పృహ, అవగాహన కల్పించడంలో బ్రహ్మకుమారీస్ కీలకంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అంకితభావం, క్రమశిక్షణతో భారతీయ సంస్కృతి పరిరక్షణకు, గ్రామాలు, సమాజ అభివృద్ధికి బ్రహ్మకుమారీస్ పని చేస్తున్నారని వెల్లడించారు. శాంతి భారతీయుల సహజధర్మమని స్పష్టం చేశారు. బ్రహ్మకుమారీస్ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ బీకే మోహిని మాట్లాడుతూ..శాంతి మన సహజ ధర్మమని చెప్పారు. జ్ఞానవ్యాప్తిలో, సమాజం సామరస్యం, ఆనందంగా వెల్లివిరిసేలా చేయడంలో పాత్రికేయుల పాత్ర కీలకమని వెల్లడించారు. భోపాల్ మఖన్‌లాల్ చతుర్వేది నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ జర్నలిజం హెడ్ ప్రొఫెసర్ సంజయ్ ద్వివేది మాట్లాడుతూ..మీడియాను దేశ కండ్లుగా అభివర్ణించారు. జర్నలిస్టులుగా ప్రతిరోజూ మీరు భారతీయ చరిత్రను రాస్తున్నారన్నారు.బ్రహ్మకుమారీస్ మీడియా వింగ్ చైర్‌పర్సన్ బీకే కరుణాబాయి మాట్లాడుతూ..ఈ కాన్ఫరెన్స్ పబ్లిసిటీ కోసం నిర్వహించింది కాదని, ప్రతి ఒక్కరిలో సంతోషం, శాంతి పెంపొందేలా,ఆ అనుభూతి కలిగేందుకు ఉద్దేశించి నిర్వహించినదని వెల్లడించారు. 'శాంతి, ఐక్యత, నమ్మకం' మానవ సమాజంలో పెంపొందేలా చేయడమే కాన్ఫరెన్స్ థీమ్ అని మీడియా వింగ్ వైస్ చైర్ పర్సన్ బీకే సరళ చెప్పారు. ఈ కాన్ఫరెన్స్‌కు బ్రహ్మకుమారీస్ జైపూర్ జోనల్ కోఆర్డినేటర్ చంద్రకళ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ నుండి హాజరైన కుడుతాడి బాపురావు మాట్లాడుతూ...ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో ప్రతిఒక్కరూ తమ ప్లాట్‌ఫాం వేదికగా రాస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. ఫేక్ న్యూస్, నెగెటివిటీ ట్రోలింగ్‌కు తావు లేకుండా కంటెంట్ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కరుణాకర్, రవీందర్ పాల్గొన్నారు.

# వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

## కలెక్టర్ పమేలా సత్పతి



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** ఆధునిక జీవితంలో ఒత్తిడి, ఆందోళన, వ్యాధులు పెరిగాయని.. ప్రతి ఒక్కరూ రోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ హృదయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన ఆస్పత్రిలో నగరంలోని రెనె హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఈసీజీ, 2డి ఎకో, స్క్రీనింగ్ నిర్వహించారు. ఈ శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. గుండె జబ్బుల బారిన పడే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందన్నారు. కార్డియాక్ అరెస్టులపై, సీపీఆర్ చేయడంపై అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోజు 40 నిమిషాల పాటు వ్యాయామం లేదా నడక అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గుండె పరీక్షలు చేయించుకున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుమారు 140 మందికి పరీక్షలు చేసినట్లు వైద్యులు తెలిపారు. శిబిరం ఏర్పాటు చేసినందుకు రెనె హాస్పిటల్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంవోలు నవీన, సుధాకర్ , వైద్యులు ఉదయ్ ఆదిత్య, రెనె హాస్పిటల్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఎం హరిత

### శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ -29 (ప్రజా జ్యోతి)** జిల్లా కలెక్టర్‌గా ఎం హరిత సోమవారం బాధ్యతలు స్వీకరిం చారు. జిల్లా సమీకృత కార్యాలయానికి రాగా, అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్ లో కలెక్టర్ ఎం హరిత బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, అధికారులు, సిబ్బంది కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఏట రాంరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి అమ్మవారు రూపంలో దుర్గాదేవి



**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలో వివిధ గ్రామాల్లో ఎల్లారెడ్డిపేట, గొల్లపల్లి ఎల్లమ్మ టెంపుల్‌లో వాసవి కన్య పరమేశ్వరి ఆలయంలో ఎల్లారెడ్డిపేట ,నారాయణపూర్ తిమ్మాపూర్ ,బొప్పాపూర్ ,వివిధ గ్రామాల్లో ఈరోజు సోమవారం దుర్గాదేవి నవరాత్రుల్లో భాగంగా సరస్వతి అమ్మవారు రూపంలో భక్తులకు దర్శనమిచ్చి భక్తులు అమ్మవారికి ఓడిబియ్యము, కట్న కానుకలు, సమర్పించుకున్న భక్తులు తిమ్మాపూర్ లో దుర్గాభవాని ఆలయంలో భక్తులు అన్న ప్రసాదన్న వితరణ నైవేద్యాలు సమర్పించుకున్నారు.

# బిఆర్ఎస్ మహిళా కమిటీ ఏర్పాటు

**చొప్పదండి, సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ మహిళా కమిటీలను మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేశారు. మాజీ కొండగట్టు దేవస్థానం డైరెక్టర్, మాజీ సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి,మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, బందారపు అజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళా కమిటీని ప్రకటించారు. కాట్నపల్లి అనుబంధ గ్రామం మల్లన్నపల్లి మహిళా విభాగం గౌరవ అధ్యక్షురాలుగా దుర్గం పద్మ, అధ్యక్షులుగా బందారి వసంత, ప్రధాన కార్యదర్శి గా ఉష, ఉపాధ్యక్షులుగా భక్తు సౌందర్య, కార్యదర్శిగా దుర్గం ఇంద్రజ, కోశాధికారిగా భక్తు కొమురమ్మ ను ఎన్నుకున్నారు. బిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి గా భక్తు తిరుపతి, బిఆర్ఎస్ యువజన విభాగం మల్లన్నపల్లి గ్రామ ఉపాధ్యక్షులుగా భక్తు ఆంజనేయులును ఎంపిక చేశారు.

# అమ్మ వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్ "ఆది"



**కోనరావుపేట: సెప్టెంబర్.29(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం నిజామా బాద్ గ్రామంలో శరన్నవరాత్రుల సందర్భంగా పలు మండపాలలో నెలకొల్పిన దుర్గ మాత అమ్మవారిని రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అతని వెంట కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ పాక్స్ చైర్మన బండ నరసయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జగన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ భాస్కర్ పాకాల వినయ్ సత్యం తదితరులు ఉన్నారు.

# జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసిన నూతన గ్రూప్- 1 ఉద్యోగి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), సెప్టెంబర్ 29** సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవల నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి బానావత్ వనజ మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన బి. వనజకు 504.5 మార్కులు, 38వ ర్యాంక్ రావడంతో డిప్యూటీ కలెక్టర్ గా ఎంపిక చేయబడి పెద్దపల్లి జిల్లాకు శిక్షణ కోసం కేటాయించడం జరిగింది. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత సోమవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ గా విధులలో చేరారు. .

# రాత్రికి రాత్రి హైమాక్స్ లైట్లు మాయం

**మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు అమరగాని రాజ్ కుమార్ గౌడ్**

**చొప్పదండి, సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి):**



చొప్పదండి మండలం కొలిమి కుంట గ్రామం తెనుగువాడలో హైమాక్స్ లైట్లు అధికార పార్టీ నాయకులు మాయం చేశారని గ్రామ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు అమరగాని రాజకుమార్ గౌడ్ ఆరోపించారు. లైట్లు ఏర్పాటు చేసి నాలుగు నెలలు గడవక ముందే అధికార పార్టీనాయకులు,గ్రామపంచాయతీ, విద్యుత్ అధికారులు కుమ్మకై లైట్లు మాయం చేశారని అన్నారు. హైమాక్స్ లైట్లు ఓపెన్ చేయడానికి కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు అప్పుడు నానా హడావిడి చేశారన్నారు. హైమాక్స్ వీధిలైట్లు లేకపోవడంతో బతుకమ్మ ఆడడానికి మహిళలు ఇబ్బంది పడ్డారని అన్నారు. బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించుకోకుండా కావాలనే కుట్ర చేశారని విమర్శించారు. సమావేశంలో చుక్క లచ్చయ్య, బూత్కూరి శంకరయ్య, బూత్కూరి రాములు, చుక్కల అజయ్, చుక్కల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశక్తి ఆలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల ప్రత్యేక పూజలు

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 29( ప్రజాజ్యోతి)**



నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం కరీంనగర్ పట్టణంలోని చైతన్యపురి లోగల శ్రీ మహాశక్తి అమ్మవార్ల ఆలయాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌తో కలిసి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్, ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్ రావు, గందె మహేష్, వాల రమణారావు, బోనాల శ్రీకాంత్, నక్క కృష్ణ, నాంపల్లి శ్రీనివాస్, దిండిగాల మహేష్, ఏ వి రమణ, జంగిలి సాగర్, తుల బాలయ్య, తోట రాములు, ఒంటెల సత్యనారాయణ, ఐలెంధర్ యాదవ్, గూడూరు మురళి, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, సుడా డైరెక్టర్ నేతి రవివర్మ, బిఆర్ఎస్ నియోజవర్గ యువత ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నాయకులు సతినేని శ్రీనివాస్, సుధీర్ రెడ్డి, తొంటి రాజేందర్, మిడిదొడ్డి నవీన్, మెచినేని పవన్, మరియు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వవిజేత చికితకు ఎమ్మెల్సీ కొమురయ్య సన్మానం

**చికితకు లక్ష ఆర్థిక సాయం**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి),సెప్టెంబర్ 29:**




కెనడాలో జరిగిన ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ అండర్-21 విభాగం ఫైనల్‌లో కొరియాకు చెందిన పార్క్ యెరిన్‌పై విజయం సాధించి,వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచిన పెద్దపల్లి జిల్లా కు చెందిన క్రీడాకారిణి తనిపర్తి చికిత,బీజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచి భారతదేశ ఖ్యాతిని చాటుతూ తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగరేసిన చికితను ఎమ్మెల్సీ మల్క కొమురయ్య అభినందించారు.ఆర్చరీ పోటీల్లో చికిత ప్రదర్శించిన అసాధారణమైన ప్రతిభ,అచంచలమైన విశ్వాసంతో విజయం సాధించి దేశానికి,తెలంగాణకు గర్వకారణంగా నిలిచారని ప్రశంసించారు.చికిత సాధించిన ఈ విజయం మహిళల ఆత్మవిశ్వాసం,కృషి,పట్టుదలకు నిదర్శనమని, ఈ విజయం దేశం గర్వించదగ్గ విషయమని ఎమ్మెల్సీ కొనియాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, చికితకు లక్ష రూపాయలను ఆర్థికసాయంగా అందించి,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఆడబిడ్డ క్రీడల్లో రాణించడానికి తోడ్పడిన ఆమె తల్లిదండ్రులను కూడా అభినందించిన ఎమ్మెల్సీ,చికిత మహిళలందరికీ రోల్ మోడల్‌గా నిలిచిందని పేర్కొన్నారు.

# న్యూజిల్యాండ్‌లో ఘనంగా "బతుకమ్మ" వేడుకలు




**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి)**

తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజిల్యాండ్ ఆధ్వర్యం లో ఈ రోజు ఆక్లాండ్ నగరం లో అంగరంగ వైభవంగా "బంగారు బతుకమ్మ" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ధూమ్ ధాం వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ , మాజీ ఎం ఎల్ సి కర్నే ప్రభాకర్ ప్రముఖ మూవీ సింగర్ "స్ఫూర్తి జితేందర్ " లు పాల్గొన్నారు,రసమయి తెలంగాణ ఉద్యమ పాటలు., స్ఫూర్తి గారి బతుకమ్మ పాటల తో ప్రవాస తెలంగాణ ఆడబిడ్డలు ఆడి పాడి , గౌరమ్మ తల్లి పూజలతో బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించుకొని విజయవంతం చేసుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షులు కోడూరి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో మొదటి సారి రసమయి న్యూజీలాండ్ రావడం వలన పెద్ద ఎత్తున తెలంగాణ బిడ్డలు వారిని కలుసుకొని ఫోటోలు దిగి సంతోషాన్ని తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రవాస తెలంగాణ నాయకులు పట్లోళ్ల నరేందర్ రెడ్డి, మేకల ప్రసన్న కుమార్ , రోహిత్ రెడ్డి తమ్మినేని, ధర్మందర్ అల్లే, జగదీశ్వర్ రెడ్డి పట్లోళ్ల తో పాటు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు విశ్వనాథు బాల, విజేత యాచమనేని, వర్ష పట్లోళ్ల, స్వాతి మేకల, లింగం గుండెల్లి, కావ్యా మాశెట్టి, విశ్వనాథ్ అవిటి,రవి కుమార్ వట్టం, శశికాంత్ గున్నల, రమేష్ మెరుగు, విజయ్ శ్రీరామ్, మధు ఎర్ర, కిరణ్మయి , శైలజ బాలకుల్ల, రమేష్ రెడ్డి రామిండ్ల, హరీష్, శ్రీనివాస్ గాజుల, కిరణ్ కుమార్ కొమ్ముల, సందీప్ నాగుల, ప్రమోద్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - రెవెన్యూ శాఖ సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి),, సెప్టెంబర్-29:**

భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, పెండింగ్ భూ సేకరణ తదితర అంశాల పై కలెక్టర్ మండలాల వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల అర్హత ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.భూ భారతి పోర్టల్ ద్వారా



వచ్చే దరఖాస్తులను నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 29:**

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆశా కార్యకర్తల ద్వారా ప్రసవానికి దగ్గర గా ఉన్న గర్భిణీ మహిళలను ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో అధికంగా ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రెగ్నెన్సీ గుర్తింపు నుంచి ప్రసూతి వరకు అన్ని దశలలో ప్రభుత్వ వైద్య సహాయం పొందాలని, ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్, టీకాలు 100% జరిగేలా చూడాలని అన్నారు.ఆర్.బి.ఎస్.కే బృందాల పనితీరును పర్యవేక్షించాలని , పాఠశాలలను నిరంతరం తనిఖీ చేస్తూ పిల్లల ఆరోగ్య స్థితి గతులను రెగ్యులర్ గా చెక్ చేయాలని, అవసరమైన వారికి వైద్య చికిత్సలు అందజేయాలని అన్నారు. ఎన్.సి.డీ స్క్రీనింగ్ ప్రతి హెల్త్ సెంటర్



పరిధిలో పక్కాగా జరగాలని అన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు టీవీ అనుమానితులను గుర్తించి నిర్ధారణ పరీక్షలు చేయాలని అన్నారు. సబ్ సెంటర్ నిర్మాణ మరమ్మత్తు పనులు సకాలంలో పూర్తి కావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణి శ్రీ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన ఎస్పీ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)**

కలెక్టర్‌గా హరిత బాధ్యతలు స్వీకరించగా, ఎస్పీ మహేష్ బి గితే సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రభుత్వ విప్ కృషితో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

**- ఈజిఎస్ నిధులు మంజూరు చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు**



**వేములవాడ, సెప్టెంబర్ 29, (ప్రజాజ్యోతి):** వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమలకు నిధులు మంజూరు చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో వివిధ సందర్భంగా నియోజకవర్గ పర్యటనలో ఆయా మండల పరిధిలో ప్రజలు పలు సమస్యలు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకురాగా, వెంటనే వాటిని పరిష్కరించాలని కోరుతూ సంబంధిత అధికారులకు విప్ ఆది శ్రీనివాస్ సూచించారు. అంగన్వాడీ భవనాలకు 3 కోట్ల 48 లక్షల నిధులు, రుద్రంగి మండల పరిధిలో నూతన అంగన్వాడి సెంటర్ల నిర్మాణానికి 1 కోటి 8 లక్షలు నిధులు, రుద్రంగి మండల కేంద్రంలోని రుద్రంగి రుద్రంగి-4, హనుమాన్ తండా కిమ్యానాయక్ తండ మానాల మానాల-2,మంగ్గీతండా రూపులతండా-2, వీరుని తండా లలో అంగన్వాడి భవన నిర్మాణాలకు 1 కోటి 8 లక్షలు నిధులు మంజూరు చేశారు.

**కోనరావుపేట మండలం**

కోనరావుపేట మండల పరిధిలోని కోనరావుపేట, నిజామాబాద్, ధర్మారం, గొల్లపల్లి, మర్తన్నపేట-2, నిమ్మపల్లె-3 గ్రామాల్లో అంగన్వాడి భవన నిర్మాణాలకు 96 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి.

**చందుర్తి మండలం**

చందుర్తి మండల పరిధిలో చందుర్తి కొత్తపేట మల్యాల గ్రామాల్లో అంగన్వాడి భవన నిర్మాణాలకు 36 లక్షలు నిధులు మంజూరు చేశారు.

**వేములవాడ అర్బన్ మండలం**

వేములవాడ అర్బన్ మండల పరిధిలో అనుపురం ఆరేపల్లి రాజా నగర్ (మారుపాక) గ్రామాల్లో అంగన్వాడి భవన నిర్మాణాలకు 36 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి.

**వేములవాడ రూరల్ మండలం**

వేములవాడ రూరల్ మండల పరిధిలో లింగంపల్లి నమలిగుండుపల్లి, నూకలమర్రి గ్రామాల్లో అంగన్వాడి భవన నిర్మాణాలకు 36 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగింది.

**మేడిపల్లి మండలంలో**

ఎస్సి కాలనీ, భీమారం మండలం పసునూరు గ్రామంలో, కథలపూర్ మండలం అంబారిపేట గ్రామంలో 36 లక్షలతో 3 అంగన్వాడీ కేంద్రాలకు నిధులు మంజూరు అయ్యాయి.

**నూతన గ్రామ పంచాయతీ నిర్మాణంకు 80 లక్షల నిధులు మంజూరు**

వేములవాడ రూరల్ మండలం తుర్కాశి నగర్,వట్టెముల గ్రామపంచాయతీల నిర్మాణం కోసం 40 లక్షలు వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామపంచాయతీ నిర్మాణానికి 20 లక్షల కోనరావుపేట మండలం శివంగాలపల్లి గ్రామపంచాయతీ నిర్మాణం కోసం 20 లక్షల నిధులు మంజూరు చేశారు. చందుర్తి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరి గోడ నిర్మాణం కోసం 12 లక్షల 50 వేలు కోనరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం 19 లక్షల 60 వేల నిధులు, కథలాపూర్ మండల కేంద్రంలో సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాల కోసం 17 లక్షల 50 వేలు నిధులు మంజూరు చేయడం జరిగింది. కాగా, నిధులు మంజూరీకి కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పల్లెపల్లెల్లో 'సద్దుల సంబురం'

**- గౌరమ్మకు ప్రత్యేక పూజలు - వాగులు, వంకలు చెరువులు, కోనల్లో బతుకమ్మల నిమజ్జనం**

**వేములవాడ, సెప్టెంబర్ 29, (ప్రజాజ్యోతి):** మున్సిపల్ విలీన గ్రామాలతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం ఘనంగా ముగిశాయి. మహిళలు రంగు రంగుల పూలు గునుగు, తంగేడు ,పట్టుకుచ్చు, బంతి, చామంతి పూలతో బతుకమ్మలను భక్తి శ్రద్ధలతో పేర్చి మొదట వివిధ కూడళ్ల వద్ద బతుకమ్మను ఆడారు. అనంతరం వాగుల వద్ద, బతుకమ్మ తెప్పు వద్దకు బారులు తీరి వాగులో ప్రవహిస్తున్న నీటితోపాటు తెప్పలో బతుకమ్మలను నిమజ్జనం చేసి పోయిరా గౌరమ్మ పోయిరా అంటూ పాటలు పాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. అంతకుముందు వారి ఇండ్లలో గౌరీ దేవిని పూజించిన ఆడపడుచులు పసుపు కుంకుమలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. సనాతనంగా వస్తున్న సాంప్రదాయంలో భాగంగా నిమజ్జనానికి తమ వెంట తెచ్చుకున్న పిండి పదార్థాలను ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకున్నారు.




యువతుల దాండియా, కోలాటాలు, బతుకమ్మ పాటలతో చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వేడుకల్లో ఆడబిడ్డల ఆటపాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. యువతుల కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోయిరా బతుకమ్మ.. మల్లెటికి రావమ్మా అంటూ పైలంగా సాగనంపు చేశారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలోని తూచా తప్పకుండా పాటించాలి

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 29:** ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలోని తూచా తప్పకుండా పాటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు .సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు . సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి కరుణాకర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఎంపిటిసి, జడ్పిటిసి , గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు.



2 విడతలలో స్థానిక సంస్థల,2 విడుతలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగు తాయని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలు లోకి రావడం జరుగుతుందని అన్నారు. బ్యాలెట్ బాక్స్ పోలింగ్ పర్సనల్ ట్రైనింగ్స్ సరిపోయేంత మెటీరియల్ అన్ని సరిగా చూసుకోవాలని తెలిపి ఉన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్,డి.పి.ఓ.వీర బుచ్చయ్య, ఆర్డీవో పెద్దపల్లి గంగయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన బార్ కార్యవర్గం

**వేములవాడ, సెప్టెంబర్ 29, (ప్రజాజ్యోతి):**



దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ దర్శనానికి విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి అనుపమ చక్రవర్తిని సోమవారం వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో బార్ కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి అనుపమ చక్రవర్తిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, గుజే మనోహర్,కనికరపు శ్రీనివాస్, గుడిపల్లి మహేష్ తదితరులున్నారు.

## రాజన్నను దర్శించుకున్న పాట్నా హైకోర్టు జస్టిస్

**వేములవాడ, సెప్టెంబర్ 29, (ప్రజాజ్యోతి):**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని సోమవారం పాట్నా హైకోర్టు న్యాయమూర్తి గున్ను అనుపమ చక్రవర్తి కుటుంబ సమేతంగా దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానానికి విచ్చేసిన న్యాయమూర్తిని ఆలయ అర్చకులు, వేదపండితులు పూర్ణ కుంభంతో సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం, కళ్యాణ మండపంలో వేదపండితులు, అర్చకులు వేదమంత్రోచ్చరణల మధ్య ఆశీర్వచనాలు అందజేశారు. ప్రధాన ఆలయ పర్యవేక్షకుడు రాజేందర్ స్వామివారి ప్రసాదాన్ని న్యాయమూర్తికి అందజేశారు. ఈ సందర్భంగా వేములవాడ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్, సిరిసిల్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి ప్రవీణ్, వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్, ప్రోటోకాల్ జూనియర్ అసిస్టెంట్ సింహాచార్యులు, కోర్టు సిబ్బంది, ఆలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్‌కు రాజన్న ఆలయ ఈవో శుభాకాంక్షలు

**వేములవాడ, సెప్టెంబర్ 29, (ప్రజాజ్యోతి):**



రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన హరితను వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరితకు ఈవో పూల మొక్కతో శుభాకాంక్షలు తెలిపి, ఆలయం తరపున శాలువాతో సత్కరించారు. ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. తదనంతరం ఈవో ఎల్ రమాదేవి స్వామివారి ప్రసాదాన్ని కలెక్టర్ కి అందించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై, ప్రస్తుత పనుల పురోగతిపై ఆరా తీశారు.

## అడిషనల్ అడిషనల్ కలెక్టర్‌తో ఈవో రమాదేవి భేటీ

**వేములవాడ, సెప్టెంబర్ 29, (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి



జిల్లా అడిషనల్ కలెక్టర్ గడ్డం నగేష్ ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈవో ఆలయ తరపున స్వామి వారి ప్రసాదాన్ని అడిషనల్ కలెక్టర్ కి అందజేయగా, ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, తదితర విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గోశాల పర్యవేక్షకులు విజయ్, అకౌంట్స్ అడ్వైజర్ ఆగమరావు, అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జోడు ఆంజనేయస్వామి సేవలో ఈవో రమాదేవి

**వేములవాడ, సెప్టెంబర్ 29, (ప్రజాజ్యోతి):**



వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఈవో ఎల్ రమాదేవి సోమవారం అగ్రహారం జోడు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఆలయ అర్చకులు ఈవో రమాదేవికి వేదోక్త ఆశీర్వచనం అందజేశారు. ఈవో వెంట దేవస్థానం పర్యవేక్షకులు శ్రీ విజయ్, అకౌంట్స్ అడ్వైజర్ ఆగమరావు ఉన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**కోనరావుపేట, సెప్టెంబర్,29(ప్రజాజ్యోతి)**



కొనరావుపేట మండలం లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు మండలంలోని పల్లిమక్త గ్రామంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల్లో బతుకమ్మ పండుగకు ప్రత్యేక స్థానం ఉంది మహిళలంతా ఒకచోట చేరి ఆనందంగా గడిపే పండగ, పెత్రమవాస్య నుండి మొదలై దుర్గాష్టమి నాడు సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. మహిళలంతా కలిసి బతకమ్మను దగ్గర్లోని చెరువుల్లో కుంటల్లో నిమజ్జనం చేశారు ప్రకృతిలో లభించే తంగేడు గునుగు మందార గన్నేరు పూలతో బతకమ్మను పేర్చి తొమ్మిది రోజులపాటు రోజుకు ఒక రకం ప్రసాదం తయారు చేసి చివరి రోజు అయిన ఆడి పాడిన తర్వాత బతకమ్మను తీసుకువెళ్లి చెరువు వద్దకు వెళ్లేటప్పుడు ప్రసాదంగా నువ్వులు పల్లీలతో సత్తుపిండి మొదలైనవి తీసుకెళ్లారు బతుకమ్మ నిమజ్జనం అనంతరం ఒకరినొకరు సత్తుపిండి తో పాటు వాయినాలు ఇచ్చిపుచ్చుకొన్నారు

## ఎల్లారెడ్డిపేట మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలు

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 29( ప్రజాజ్యోతి)**



ఎల్లారెడ్డిపేట మండలంలో సద్దుల బతుకమ్మ పండుగ జరుపు కుంటున్నారు ఎల్లారెడ్డిపేట నారాయణపురం బొప్పాపూర్ ,గొల్లపల్లి ,తిమ్మాపూర్ ,అల్మాస్పూర్, దోమల వెంకటాపూర్ ,నారాయణపూర్ గ్రామాలలో మహిళలు ఆనందంగా సద్దుల బతుకమ్మ వీధుల్లో బతుకమ్మ ఆటలు పాటలు తో హుషారుగా జరుపుకుంటున్నా ఆయా గ్రామపంచాయతీ గ్రామ వాడవాడలో విద్యుత్ రైతులను విద్యుత్ సిబ్బంది బతుకమ్మ ఘాట్ల ,వద్ద లైట్లు సౌండ్లు ఏర్పాటు చేసి మహిళలకు ఎలాంటి ఇబ్బంది కదా చూస్తున్నారు.

## ప్రజలు బతుకమ్మ ఘాట్ల వద్ద తగు జాగ్రత్తలు పాటించాలి

**మహిళలు అప్రమత్తంగా ఉండాలి**

**అనుకొని ఘటనలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వండి**



**ప్రజాజ్యోతి సెప్టెంబర్ 29 (వీర్నపల్లి)** గ్రామాలలో జరిగే బతుకమ్మ పండగ సంబరాలను, వీర్నపల్లి ఎస్సై వేముల లక్ష్మణ్, శాంతి భద్రతలలో భాగంగా సిబ్బందితో కలసి నిర్వహించారు.బతుకమ్మ ఘట్లావద్ద మహిళలు తగు జాగ్రత్తలు పాటించాలని. గ్రామ యువకులు గ్రామ పెద్దలతో కలసి మాట్లాడారు ముఖ్యనంగా బతుకమ్మలు నిమజ్జనం చేసే ప్రదేశాలలో సరైన లైటింగ్ ఏర్పాటు

# గ్రూప్-2 పరీక్షలో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్గా ఎంపిక



**ముస్తాబాద్ సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి)** బత్తిని ఆండాలు అంజయ్య గౌడ్ కుమారుడు బత్తిని రఘు రాష్ట్ర ప్రభుత్వ నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలో అర్హత సాధించి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్సై ఎంపిక అయ్యారు. హోదాలో ఎంపిక కావడం గర్వకారణం. ఈ విజయాన్ని పురస్కరించుకొని ఆయనను సత్కరించి శాలువాతో ఘనంగా గౌరవించారు. రఘు కృషి, పట్టుదల, క్రమశిక్షణతో సాధించిన ఈ ఉద్యోగం యువతకు ప్రతిభా శక్తి, కృషి ఫలితాలు ఎంత గొప్పవో చాటిచెప్పింది. భవిష్యత్తులో గ్రామం, ప్రాంతం యువత రఘును ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ ఉద్యోగాల కోసం కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నాము. రాష్ట్ర అభివృద్ధి, సమాజ ప్రగతికి ఇలాంటి ప్రతిభావంతులైన యువత మరింతగా ముందుకు రావాలని ఆకాంక్షిస్తున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పెద్ది గారి శ్రీనివాస్, ఓరగంటి తిరుపతి, పారిపెల్లి శ్రీనివాస్, జంగరాజు, వంగ దేవయ్య, బొబ్బిలి రాజశేఖర్, పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**ముస్తాబాద్ సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)**

ముస్తాబాద్ మండలంలోని బంధనకల్ మరియు పోతుగల్ గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో ముగీసింది. తంగేడు, గునుగ పువ్వులు మరియు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ప్రత్యేక అలంకరణలో అలంకరించారు. చివరి రోజు అయిన ఈ రోజు ఆడపడుచులు అందరూ చక్కగా దుస్తులు, ఆభరణాలు ధరించి బతుకమ్మ ఆడుతూ, ప్రతి ఒక్క మహిళ ఆట పాటలతో అమ్మవారిని ఆరాధిస్తూ సంతోషంగా జరుపుకున్నారు. అందరూ కలిసి ఊరిలో ఉన్న పెద్ద చెరువు దగ్గరకు ఊరేగింపుగా బయలుదేరి ఈ ఊరేగింపు కొనసగినంత సేపు జానపద పాటలతో వీధులు మారుమోగాయి. చెరువు దగ్గరకు చేరుకొని, మెల్లిగా బతుకమ్మలను పాటలు పాడుతూ జారవిడిచారు. తరువాత నిమజ్జనం చేసి మలిద, సత్తుపిండి, నువ్వులసద్ది, కొబ్బరిసద్ది ఇలా వివిధ రకాలైన సద్దులు



తయారు చేసి ఒకరికి ఒకరు ప్రసాదంగా పంచుకోవడం జరిగింది. ఖాళీ తంబాలంతో పడుతూ బతుకమ్మను కీర్తిస్తూ ఇంటికి చేరారు. కొంత మంది ఆడపడుచులు అందరూ అత్తవారింటి నుంచి కన్నవారింటికి వచ్చి మరి పండగను ఘనంగా నిర్వహించారు.

## బతుకమ్మ, దసరా పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవా లి

**ముత్తారం సెప్టెంబర్, 29 (ప్రజాజ్యోతి)**




మండలంలోనీ ఎస్సై ఎన్. రవి కుమార్ నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ముత్తారం ప్రజలకు బతుకమ్మ,దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. మండలంలోని ప్రజలందరూ సద్దుల బతుకమ్మ, దసరా పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. వివిధ గ్రామాలలో నెలకొల్పిన దుర్గామాత విగ్రహాల నిమజ్జనంలో భక్తులు జాగ్రత్త వహించాలని కోరారు. దసరా పండుగను అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి ఐక్యమత్యంతో కుటుంబ సభ్యులతో పండుగ జరుపుకోవాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడప రాదని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు పెట్రోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. గ్రామాలలో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందిం చాలని కోరారు. ఎవరైనా మద్యం సేవించి నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఏ ఎస్ఐ. సత్తయ్య, రామారావు హెడ్ కానిస్టేబుల్ సంతోష్ భార్గవ్, కానిస్టేబుల్, అశోక్ మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు..

## పట్టుదలతో కష్టపడితే గెలుపు సొంతం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**గ్రూప్ 1 లో సత్తాచాటిన యువకుడికి అభినందన**

**వేములవాడ, సెప్టెంబర్ 29, (ప్రజాజ్యోతి):**



వేములవాడ పట్టణంలోని తిప్పపూర్ కి చెందిన నిరుపేద గీత కార్మిక కుటుంబానికి చెందిన యువకుడు విష్ణువర్ధన్ గ్రూప్ వన్ ఫలితాల్లో 189వ ర్యాంకుతో సత్తాచాటి, సిద్దిపేట కలెక్టరేట్లో అసిస్టెంట్ ఆడిటర్ ఆఫీసర్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టాడు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ విష్ణువర్ధన్ ను ప్రత్యేకంగా అభినందించారు. చిన్నతనం నుండే ఐఏఎస్ ఐపీఎస్ అధికారుల మోటివేషన్ క్లాసులు వినడం ద్వారా తాను కూడా ఉన్నత ఉద్యోగం సివిల్ సర్వీసెస్ చేపట్టాలన్న లక్ష్యం ఏర్పడడంతోనే విష్ణువర్ధన్ గ్రూప్ 1 లో ఉద్యోగం సాదించారని తెలిపారు. పట్టుదలతో కష్టపడితే గెలుపు సొంతం చేసుకోవచ్చని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ యువతకు సూచించారు.

## అదనపు జూనియర్ సివిల్ జడ్జి వందనకు ఘన సన్మానం

**వేములవాడ, సెప్టెంబర్ 29, (ప్రజాజ్యోతి):**



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిష్టించినశ్రీ దుర్గా భవాని మండపంలో నందిగామ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గడ్డం వందనను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కట్కం చంద్రయ్య, చందుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మస్కు పద్మ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ పద్మ తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ కట్కం మల్లేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగు లచ్చిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గడ్డం తిరుపతి రెడ్డి, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గంప ప్రసాద్, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సందడి

## కోలా టాలతో.. చప్పట్లతో మహిళల ఆట పాటలు






ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) రామ రామ రామ ఉయ్యాలో రామ ఓ శ్రీరామ ఉయ్యాలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో మహిళలు సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు అట పాటలతో సందడి చేశారు.కరీంనగర్ లో ని 33 డివిజన్ లో మాజీ నగర మేయర్, బి జె పి సీనియర్ నాయకులు యాదగిరి సునీల్ రావు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.మున్సిపల్ విలీన గ్రామాలతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం ఘనంగా ముగిశాయి. మహిళలు రంగు రంగుల పూలు గునుగు, తంగేడు ,పట్టుకుచ్చు, బంతి, చామంతి పూలతో బతుకమ్మలను భక్తి శ్రద్ధలతో పేర్చి మొదట వివిధ కూడళ్ల వద్ద బతుకమ్మను ఆడారు. అనంతరం వాగుల వద్ద, బతుకమ్మ తెప్ప వద్దకు బారులు తీరి వాగులో ప్రవహిస్తున్న నీటితోపాటు తెప్పలో బతుకమ్మలను నిమజ్జనం చేసి పోయిరా గౌరమ్మ పోయిరా అంటూ పాటలు పాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు.

అంతకుముందు వారి ఇండ్లలో గౌరీ దేవిని పూజించిన ఆడపడుచులు పసుపు కుంకుమలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. సనాతనంగా వస్తున్న సాంప్రదాయంలో భాగంగా నిమజ్జనానికి తమ వెంట తెచ్చుకున్న పిండి పదార్థాలను ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకున్నారు. యువతుల దాండియా, కోలాటాలు, బతుకమ్మ పాటలతో చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వేడుకల్లో ఆడబిడ్డల ఆటపాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. యువతుల కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోయిరా బతుకమ్మ.. మల్లెటికి రావమ్మా అంటూ పైలంగా సాగనంపు చేశారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలి

## - రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని - హాజరైన కలెక్టర్ హరిత, ఎస్పీ మహేష్ బి గితే

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ - 29(: ప్రజాజ్యోతి) ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు.సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు . సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి లికలెక్టర్ హరిత, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపిటిసి, జడ్పిటిసి గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలు లోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం 24 గంటలు, 48 గంటలు, 72 గంటల



లోపు తీసుకోవాల్సిన చర్యలను చేపట్టి రిపోర్ట్ అందించాలని అన్నారు. బ్యాలెట్ బాక్స్, పోలింగ్ పర్సనల్ ట్రెనింగ్స్ సరిపోయేంత మెటీరియల్ అన్ని సరిగా చూసుకోవాలని సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జడ్పీ సీఈఓ వినోద్ కుమార్, డీపీఓ షర్ఫుద్దీన్, జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఆటపాటలతో మార్మోగిన పల్లెలు



జమ్మికుంట, సెప్టెంబర్ 29( ప్రజాజ్యోతి): జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల్లో బతుకమ్మ సంబరాలను వైభవంగా ఆడపడుచులు బతుకమ్మలు పేర్చి ఘనంగా నిర్వహించారు..తంగేడు గునుగు పూలు బంతిపూలు పట్టుకుచ్చులు వివిధ రకాల ప్రకృతి పూలతో పేర్చిన బతుకమ్మలతో ఆడపడుచులు ఆధ్యాత్మికతను చాటారు. బతుకమ్మలో గౌరమ్మను ఉంచి పాటలు పాడి ఆటలు ఆడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటలో మహిళలు తమ కష్టసుఖాలు ప్రేమ స్నేహ బంధం ఆప్యాయతలు భక్తి భావం చరిత్ర పురాణాలు మేలవించాయి.ఎంగిలిపూల బతుకమ్మలతో మొదలైన సందడి సద్దుల బతుకమ్మ వేడుకలతో ముగిశాయి. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో పురవీధులు పూలవనంగా మారాయి. మహిళలు యువతులు చిన్నారులు నూతన వస్త్రాలను ధరించి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆటలు ఆడి పాటలు పాడడంతో పిల్లలు పల్లెలు పట్టణాలు మరుమోగాయి.. కుల మతాలకతీతంగా జరుపుకున్న పండుగ ఆత్మీయతకు అద్దం పట్టాయి.. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.

**పోలీసులు శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు...**

జమ్మికుంట మున్సిపాలిటీ, మండల పరిధిలో, ఇల్లందకుంట మండలంలో నిర్వహించే సద్దుల బతుకమ్మ వేడుకలకు జమ్మికుంట, ఇల్లందకుంట పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. బతుకమ్మ ఆడుకునే ప్రాంతానికి వాహనాలు రాకుండా చర్యలు చేపట్టారు. పట్టణంలోని అన్ని కూడళ్లలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గస్తి తిరుగుతూ పటిష్టమైన చర్యలు చేపట్టారు.

## కూచిపూడిలో వేములవాడ యువతి ప్రతిభ

వేములవాడ, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):



వేములవాడ పట్టణానికి చెందిన న్యాయవాది వాసాలమర్రి నాగరాజు కూతురు, ప్రముఖ హిందీ ఉపాధ్యాయుడు విటల్ మనవరాలు సాహితీ భరద్వాజ్ కూచిపూడిలో అత్యుత్తమ ప్రతిభ కనబరించింది. గత ఆగస్టులో హైదారాబాద్ రామంత పూర్ దూరదర్శన్ కేంద్రంలో నిర్వహించిన ఆడిషన్స్ లో సాహితీ ప్రతిభతో మెప్పించి, బి గ్రేడ్ కళాకారిణిగా ఎంపికైంది. ఈ మేరకు దూరదర్శన్ సాహితీ ఎంపికపై ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంది. కళాకారులు అత్యున్నత గౌరవంగా భావించే ఈ గుర్తింపు ప్రభుత్వం నిర్వహించే అధికారిక కార్యక్రమంలో నటించే అవకాశం ఉంటుంది. సాహితికి దక్కిన ఈ గౌరవంపై ఆమె గురువు ఇందిరా పరాశరం, స్థానిక కళాకారులు పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

## బతుకమ్మ సంబరాల్లో ఆడపడుచులు

ధర్మారం సెప్టెంబర్ 29 ( ప్రజాజ్యోతి న్యూస్):



తెలంగాణ రాష్ట్రంలో పెద్ద పండుగ బతుకమ్మ పండుగ ఆడపడుచులందరూ రకరకాల పూలు బతుకమ్మగా పేర్చి బతుకమ్మలో గౌరమ్మ ను పెట్టి అందరూ కలిసి ఒకటే వేదికపై బతుకమ్మలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.ధర్మారం మండలంలోని వివిధ గ్రామాలలో రంగు రంగుల పూలతో బతకమ్మలను పేర్చి మహిళలు సద్దుల బతుకమ్మ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు.ప్రకృతిని పూజించే పండుగ ఆడబిడ్డలంతా ఆనంద ఉత్సాహాలతో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. చెరువులలో కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసిన అనంతరం మహిళలు అందరూ కలిసి సత్తుపిండి పంచి పెడుతూ సంబరాలు జరుపుకున్నారు.

## సరస్వతి దేవి అమ్మవారు రూపంలో దుర్గాదేవి

ముస్తాబాద్ సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)



ముస్తాబాద్ మండల్ మార్కెట్ శివాలయం వద్ద దుర్గాదేవి నవరాత్రులలో భాగంగా సరస్వతి అమ్మవారు రూపంలో భక్తులకు దర్శనమిచ్చి భక్తులు అమ్మవారికి ఒడిబియ్యము కట్న కానుకలు సమర్పించుకున్నారు దుర్గ భవాని ఆలయంలో అన్న ప్రసాదాలు జరగగా భక్తులు స్వీకరించారు

## అక్రమ ఇసుక రవాణా వ్యక్తి అరెస్ట్ ట్రాక్టర్ సీజ్

ముస్తాబాద్ సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)

ఆదివారము సెప్టెంబర్ 28 రోజున రాత్రి 9 గంటలకు వెంకట్రావుపల్లి గ్రామ శివారులో వాగు నుండి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తన ట్రాక్టర్లో లో నింపుకొని అమ్ముకొనుటకు సిద్దిపేటకు వెళుతున్న బొంతల రమేష్ 29 స పోచయ్య గ్రామం పెద్ద లింగారెడ్డిపల్లి అతన్ని వెంకట్రావుపల్లి శివారులో పట్టుకొని ఇసుక ట్రాక్టర్ను సీజ్ చేసి కేసు నమోదు చేసి నేరస్తుని రిమాండ్ కు తరలించామని ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపారు.



## దేశాయిపేట గ్రామంలో సద్దుల బతుకమ్మ

**గంభీరావుపేట సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)**



దేశాయిపేట గ్రామంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహిం చారు కొత్తబట్టలు ధరించి కోలాటలతో దాండియా ఆడారు వైభవంగా పూలు అలంకరిం చుకొని ఆడపడుచులు పాడుతూ గంగమ్మ ఒడికి బతుకమ్మను తీసుకెళ్లి పసుపు కుంకుమలు పెట్టుకొని బొడ్డెమ్మను గంగ ఒడ్డుకు చేర్చారు.

## పల్లె పల్లెలో సద్దుల బతుకమ్మ సంబరాలు



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 29**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వాడ వాడ పల్లె పల్లెల్లో సద్దుల బతుకమ్మ సంబరాలను సోమవారంరోజున ఆడపడుచులు ఘనంగా జరుపుకున్నారు రంగురంగుల పూలతో బతకమ్మలను పేర్చి డీజే మొదలు బతకమ్మ పాటలు కొత్త బట్టలతో పల్లెలన్నీ సందడిగా మారాయి పువ్వులకు విపరీతమైన గిరాకీ పెరిగింది పండుగంట ఆడపడుచులతో ఉయ్యాల పాటలతో మార్మోగింది

## పోచమ్మ యూత్ వారి ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాతను దర్శించుకున్న ఏళ్ల బాల్రెడ్డి

**ముస్తాబాద్ సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి)**



ముస్తాబాద్ పట్టణ కేంద్రంలోని పోచమ్మ యూత్ ఆధ్వర్యంలో నెల కొల్పిన దుర్గా మాతను దర్శించు కొని అలాగే అన్న ప్రసాదం కార్యక్రమంలో పాల్గొన్న ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అలాగే పోచమ్మ ఆధ్వర్యంలో 5వ వార్షికోత్సవం సందర్భంగా ఎలక్ట్రిక్ స్కూటీ బంపర్ డ్రా పెట్టడం జరిగింది ఇట్టి టోకెన్ ధర 100 రూపాయలు పెట్టడం జరిగింది కావున ముస్తాబాద్ మండల ప్రజలు గ్రామ ప్రజలు భక్తులు ప్రతి ఒక్కరు వినియోగించుకోగలరాని పోచమ్మ సభ్యులు కోరారు

## సద్దుల బతుకమ్మ దసరా పండుగ పురస్కరించుకుని గ్రామాలలో అన్ని ఏర్పాట్లు

### మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు : ఎంపీడీవో సురేష్

**ముత్తారం సెప్టెంబర్, 29 (ప్రజాజ్యోతి)**



బతుకమ్మ తొమ్మిదవ రోజు సందర్భంగా మండలంలో శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంలో ఎం,పీ,డీవో సురేష్, ఎంపీ ఓ ప్రభాకర్ రెడ్డితో కలిసి గ్రామాలలోని బతుకమ్మ, దసరా పండుగ నిర్వహించడానికి కావలసిన వసతులు వీధిలైట్ల పారిశుధ్యం పనులు గ్రామ కార్యదర్శిల ఆధ్వర్యంలో. నిర్వహించరు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, సద్దుల బతుకమ్మ దసరా పండుగ శక్తి, సాంప్రదాయం, సాంస్కృతిక విలువలకు ప్రతీక అని, ఇలాంటి పూజలు సమాజంలో ఐక్యత, సత్సంకల్పం పెంపొంది స్తాయని మహిళాలు, యువత, పెద్దలు బతుకమ్మ దసరా పండు గను కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సాహంగా నిర్వహించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓడేడు గ్రామ కార్యదర్శి రాజేందర్, సతీష్, మధుకర్, ప్రభాకర్, పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రణవ్

**పూలను దైవంగా భావించే ప్రకృతి పండుగ బతుకమ్మ**

**నియోజకవర్గ ప్రజలకు దుర్గామాత ఆశీస్సులు ఉండాలని,అందరికి దసరా శుభాకాంక్షలు**





**జమ్మికుంట,సెప్టెంబర్29 (ప్రజాజ్యోతి):** ప్రపంచంలో పూలను దైవంగా భావించి తొమ్మిది రోజులు దైవంగా కొలుచుకొని మళ్ళీ అదే పూలను ప్రకృతి ఒడిలోకి పంపించే గొప్ప పండుగ బతుకమ్మ అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోనీ అన్ని మండలాల్లో ఆయన పర్యటించారు.

మహిళలతో బతుకమ్మ ఆడుతూ వారికి ఉత్సాహాన్ని కలిగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు సేవ చేస్తూ మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతుందని,ఆ దుర్గామాత ఆశీర్వాదం వలన ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని నియోజకవర్గ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇల్లందకుంట మండలం కేంద్రంలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో, జమ్మికుంట పట్టణ పరిధిలోని కొత్తపల్లిలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో, జమ్మికుంట పట్టణ పరిధిలోని డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ పాల్గొని ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.. పకృతిలో పుట్టి తొమ్మిది రోజులు పూజలు అందులోని మళ్ళీ ప్రకృతి ఒడిలోకి పంపించే గొప్ప పండుగ బతుకమ్మ అని ఇలాంటి వేడుకల్లో పాల్గొనడం సంతోషమని ప్రణవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లంద కుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాల్లు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# మండలంలోనీ గ్రామాలలో మారు మోగిన బతుకమ్మ ఆట పాటలు

**బతుకమ్మ ఆటపాటలను సందర్శించిన మండల టీఆర్ఎస్ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి**

**ముత్తారం సెప్టెంబర్, 29 (ప్రజా జ్యోతి)**



మండలంలోని బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి కార్యకర్తలతో కలిసి గ్రామాలలోని బతుకమ్మ ఆట పాటలను సందర్శించారు పెద్ద బతుకమ్మ చివరి రోజు సందర్భంగా మండలంలో అన్ని గ్రామాలలో మారు మోగిన పెద్ద బతుకమ్మ ఆటపాటలు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో వాడ వాడలో తొమ్మిదవ రోజు బతుకమ్మ సంబరాలు ఆడపడుచులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పోతి పెద్ది కిషన్ రెడ్డి కార్యకర్తలతో కలిసి సద్దుల బతుకమ్మ సంబరాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ పండుగ అనగా మహిళలకు అతిపెద్ద గొప్ప పండుగ అని అన్నారు. మహిళలు తిరక్క పూలతో బతుకమ్మలను పేర్చి పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా నూతన దుస్తులు ధరించి డీజే పాటలతో బతుకమ్మ పాటలతో ఆడుతూ, పాడుతూ ఉత్సవంగా జరుపుకునే పెద్ద పండుగ అన్నారు. మన తెలంగాణలో ఆడపడుచులకు బతుకమ్మ, దసరా పండుగ అంటే చాలా పెద్ద గొప్పగా జరుపుకునే పండుగ అని తెలిపారు ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి మహేందర్ ముస్కుల సదానందం, ముస్కే సమ్మయ్య దాసరి దామోదర్, నరుడ్ల రాములు కందుల రమేష్ ఎండి రహీం, గ్రామ శాఖ అధ్యక్షుడు నరెడ్ల రమేష్, ముసుకుల సారయ్య మాజీ వార్డు సభ్యులు నెంబర్ తోట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు

### ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్



**జగిత్యాల,సెప్టెంబర్ 29,ప్రజాజ్యోతి**

జగిత్యాల సోమవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం రోజు పోలీస్ శాఖలో 41 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న ఏఎస్ఐ మహమ్మద్ అబ్దుల్లా ఖాన్ కి ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. సుమారు 41 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఏ.ఎస్.ఐ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారు అన్నారు. పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు. అనంతరం పదవి విరమణ పొందిన ఏఎస్ఐ మహమ్మద్ అబ్దుల్లా ఖాన్ ని పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు.

# అమలు కాని హామీలపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి పోస్ట్ కార్డు

**తులం బంగారం హామీ ఏమైంది అన్ని హామీలు మోసమే**

**మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**



**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 29,(ప్రజాజ్యోతి**

జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశంలో పాల్గొన్న జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, మహిళ సోదరిమనులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు.బి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో అమలు కాని హామీలపై బిఆర్ యస్ పార్టీ ఇంటింటికి పోస్ట్ కార్డు.మహిళలకు పెద్ద పండుగ బతుకమ్మ కేసీఆర్ హయాంలో బతుకమ్మ పండుగకు చీరలు అందించేవారని ఇప్పుడు 800రూపాయల ఇందిరమ్మ చీరలు మహిళలకు ఇస్తామన్నారు దాని ఊసే లేదు 4000పెన్షన్ చేస్తా అని, రైతులను గోస పెట్టుడు ఢిల్లీకి సంచులు మోసుడు తెలంగాణ కు తండ్రి లాంటి కేసీఆర్ ని తిట్టడం పిచ్చి మాటలు బంద్ చెయ్. ప్రజలను మోసం చేస్తేనే ఓట్లు వస్తాయని నీవే చెప్పినవ్ అందుకే ప్రజలు ఇప్పుడు అన్ని గమనిస్తున్నారు. దావ వసంత సురేష్ మాట్లాడుతూ నేను మాట్లాడిన మాటలు వార్తలు రాకుండ జగిత్యాల స్థానిక నాయకులు మీడియా యాజమాన్యం తో ఒత్తిడి తీసుకువచ్చి వార్తలు వేయద్దు అని చెప్పడన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. మీడియా సమాజానికి 4వ స్తంభం అని అన్నారు.మార్పు మార్పు అని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి బతుకమ్మ పండుగకు ఇస్తామన్నా చీరలు ఏవి మహిళ సంఘాలకు ఇవ్వలేదు. రేషన్ కార్డు ఉన్న అర్హులైన మహిళలకు బతుకమ్మ చీరలు ఇవ్వాలి.తులం బంగారం హామీ ఏమైంది అన్ని హామీలు మోసమే.మంత్రి సీతక్క మాట్లాడుతూ నేతన్నలు చీరలు తయారు చేయలేదనడం మీ నిర్లక్ష్యానికి నిదర్శనం.స్థానిక ఎన్నికల్లో మీకు బుద్ధి చెపుతాము. కేసీఆర్ హయాంలో బీసీ, యస్సి, యస్టి మైనారిటీ వర్గాల ప్రజలకు న్యాయం జరిగింది.పార్లమెంట్లో చట్టం తర్వాత సమన్యాయం, చట్టభద్దత లభించి బి సి లకు న్యాయం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్,పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్ రావు, ఉపాధ్యక్షులు వొళ్లెం మల్లేశం, జగిత్యాల రూరల్, అర్బన్, సారంగాపూర్,బీర్పూర్, రాయికల్ మండల అధ్యక్షులు ఆయిల్నేని ఆనంద్ రావు, తుమ్మ గంగాధర్, తెలు రాజు,నేరెళ్ల సుమన్,బర్క%శీ% మల్లేశం, మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ, నాయకులు పునుగోటి కమలాకర్ రావు సాగి సత్యం రావు, కమలాకర్ రావు హరీష్ కల్లూరి, ఆది రెడ్డి,ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు





జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 29,(ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లా కేంద్రంలో బతుకమ్మ వేడుకలు సోమవారం రోజున వాడ వాడల ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని తులసినగర్ వాణి నగర్ విద్యానగర్ పోచమ్మవాడ పురానిపేట జంబిగద్దె అశోక్ నగర్ బ్రాహ్మణ వీధి కృష్ణనగర్ తదితర ప్రాంతాలలో మహిళలు బతుకమ్మలతో ఆటపాటలు డిజె సౌండ్లతో బతుకమ్మ ఆటలు ఆడారు. బతుకమ్మ అంటే మన గౌరమ్మ, మన ఇంటి ఆడబిడ్డ, మన ఇలవేల్పు, తీరొక్క పూలతో మనసంతా పూల పరిమళమై పరుచుకున్న ఆడపడుచుల ఆత్మీయత ఈ బతుకమ్మ. బతుకునిచ్చే అమ్మ, మనందరిని బతికించే అమ్మ మన బతుకమ్మ. తెలంగాణ పూల పండుగ బతుకమ్మ వేడుకల ముగింపు రోజు సద్దుల బతుకమ్మ. ప్రపంచంలో ఏ దేవుణ్ణి అయినా పువ్వులతో పూజిస్తారు. కానీ ఆ పువ్వులకే పూజ చేసే గొప్ప సంస్కృతి మన బతుకమ్మ. తెలంగాణ ప్రజల జీవన విధానంలో నుంచి పుట్టిన ప్రకృతి పండుగే బతుకమ్మ పండుగ అని, దేవీదేవతలను అర్చించే పువ్వులే బతుకమ్మగా పూజలందుకోవడం తెలంగాణ ప్రజలకు ప్రకృతి పట్ల ఉన్న ఆరాధనను, కృతజ్ఞత భావనను తెలియజేస్తుందని ఆడబిడ్డలు అన్నారు. సబ్బండ వర్గాలు సమిష్టిగా జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైందని మహిళలు చెపుతున్నారు. పచ్చదనం, పాడి పంటలు, పశుసంపద, ప్రకృతి వనరుల సమృద్ధితో నేడు తెలంగాణ రాష్ట్రం నిండైన బతుకమ్మను తలపిస్తుందని అన్నారు. బతుకమ్మల నిమజ్జన సమయంలో స్వీయ జాగ్రత్తలతో పాటు, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఆనందోత్సహాలతో సద్దుల బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని జగన్మాత గౌరీదేవిని జిల్లా ప్రజలు మహిళా మణులు ఈ సందర్భంగా ప్రార్థించారు. అనంతరం పట్టణంలోని గొల్లపల్లి రోడ్డులో గల తాతమ్మ వాగులో మూత చెరువులో చింతకుంట చెరువులో కండ్లపల్లి చెరువులో తదితర ప్రాంతాలలో బతుకమ్మ నిమజ్జనం చేసి మహిళలు శుభాకాంక్షలు తెలుపుకొని పిండి ప్రసాదాలు పంపిణీ చేసుకున్నారు.

## హంస వాహనంపై ఊరేగిన స్వామివారు

**కోరుట్ల సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి**



కోరుట్ల పట్టణంలోని శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో తేదీ 22 09 నుండి తేదీ 02 10 వరకు నిర్వహిస్తున్న దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం ఉత్సవమూర్తులకు సౌభాగ్యవృద్ధి కై పుష్పాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీ సూక్తం లక్ష్మీ హోమం సముద్రాల శ్రీరామా చార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించారు. ఇట్టి హోమంలో పాల్గొన్న వారికి వ్యాపార అభివృద్ధి కుటుంబ సమస్యలు మానసిక చింతలు తీరి సుఖసంతోషాలు కలుగుతాయన్నారు. హంస వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చేందుకు పట్టణ పురవీధుల గుండా వేంచేగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఇట్టి స్వామి వారిని దర్శించుకుంటే శక్తి బలప్రాప్తి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్, ఎలిశెట్టి భూమారెడ్డి, ముత్యాల గంగాధర్, ఇల్లెందుల వెంకట్రాములు, పడాల వెంకటేశ్వరరావు చౌటుకూరి అంజయ్య, చిలుక గంగాధర్, భూమయ్య, మహేష్, ఆలయ ప్రధానార్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, శ్రీ పేరంబదూరి శ్రీనివాసచారి, యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు, శ్రీకాంతాచా ర్యులు, భక్తులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుని కుటుంబానికి అండగా



**మెట్ పల్లి, సెప్టెంబర్ 29, (ప్రజాజ్యోతి:**

పట్టణం లోని ఇందిరా నగర్ కు చెందిన పొట్ట లక్ష్మి నర్సయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్లో ఎన్ని డబ్బులు ఖర్చు చేసుకొన్న ఆరోగ్యం నయం కాక సోమవారం అనారోగ్యంతో మృతి చెందిన కారణంగా మెట్పల్లి సెంట్రింగ్ లేబర్ సంఘం వారు కుటుంబానికి అండగా నిలబడి 15 వేల ఆర్థిక సాయం అందించి నారు.ఈ కార్యక్రమములో సెంట్రింగ్ లేబర్ గౌరవ అధ్యక్షులు గద్దల బాలరాజు,అధ్యక్షులు పొట్ట ప్రసాద్, బెదిగం సాయన్న,పొట్ట రాజేందర్, పొట్ట రవి,సోమిడి రాజ్ కుమార్,అక్కవతుల నరేష్, భూరం వెంకటేష్, మద్దె లక్ష్మతి, మద్దేల నితిన్, సోమిడి ప్రసాద్, అరిసె రాజేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కోరుట్ల ముత్యాలవాడ బస్తీలో ఆరెస్సెస్ శత జయంతి ఉత్సవం




**కోరుట్ల సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలోని ముత్యాలవాడ బస్తీలో సోమవారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో రామ్ నగర్ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శత జయంతి విజయ దశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథిగా లోకిని శ్రీనివాస్ ఆరెస్సెస్ యొక్క ప్రాముఖ్యాన్ని వివరించారు. వక్త గోల్కొండ నాగరాజు మాట్లాడుతూ విజయదశమి యొక్క ప్రాముఖ్యాన్ని, శక్తి ఉపాసన ఎందుకు చేయాలో వివరించారు, ఆరెస్సెస్ ఏర్పాటుకు కారణం అయిన పరిస్థితులను వివరించారు. నాడు హిందువులలో ఐక్యత లోపించిన కారణంగా, శక్తి ఉపాసనను విస్మరించిన కారణంగా విధర్మియులు అయిన తురకలు, డచ్, ఫ్రెంచ్, బ్రిటిష్, మొఘలుల దాడులకు గురి అయ్యి దేశానికి, సంస్కృతికి సంపదకు చెప్పలేనంత నష్టం వాటిల్లిందని గుర్తు చేశారు, హిందువులలో ఐక్యత, ధైర్య సాహసాలు లోపించిన కారణంగానే ఇలా దాడులకు గురయ్యామని అది గుర్తించిన డాక్టర్ కేశవ బలిరాం పంత్ హెడ్గేవార్ 1925 లో విజయదశమి రోజున నాగపూర్ కేంద్రంగా కేవలం 05 గురు బాలురతో ఆరెస్సెస్ ను ప్రారంభం చేశారని తెలిపారు. ఆరెస్సెస్ ను ప్రారంభం చేయడం యొక్క ముఖ్య ఉద్దేశ్యం హిందూల మధ్య ఐక్యమత్యం పెంపొందించడం, సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడడం, వ్యక్తులలో సంస్కారాలను నింపి వ్యక్తి నిర్మాణం ద్వారా సమాజంలో పరివర్తన తీసుకురావడం కోసం శాఖ అనే కార్య పద్ధతిని ప్రవేశ పెట్టినట్లు పేర్కొన్నారు. శత జయంతి ఉత్సవాలలో భాగంగా రానున్న రోజుల్లో ప్రతి ఇంటికి జన జాగరణ పేరుతో వెళ్లనున్నట్లు, విరాట్ హిందూ సమ్మేళనాలు నిర్వహించనున్నట్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విభాగ్ వ్యవస్థ ప్రముఖ్ వడ్లకొండ రాజగంగాధర్, నగర కార్యవహ గట్ల ప్రవీణ్, చిట్యాల శివ, నారవేణి వేణు, రొండి రవికుమార్, తనుగుల రాజశేఖర్, జంగం ప్రసాద్, సత్యనారాయణ, గాలి శేఖర్, రాచకొండ నరేష్, శ్రీనివాస్, రాజశేఖర్, రామక్రిష్ణ, నరేందర్, నటరాజ్, అరుణ్, సునీల్, ఆలయ కమిటీ, పుర ప్రముఖులు, స్వయం సేవకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై దర్శనమిచ్చిన స్వామివారు



**కోరుట్ల సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి**
కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం 08,వ రోజు గరుడ సేవలో కైంకర్య భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి పట్టణ పురవీధుల గుండా గరుడ వాహనంపై ఊరేగి, భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు, భక్తులు మంగళ హారతులతో స్వామి వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ యతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడికె రాములు, చిలువేరి విజయ్, శ్రీమతి చిట్యాల పద్మ, అర్చకులు బిర్నంది నర్సింహాచారి, ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

జగిత్యాల అర్బన్, సెప్టెంబర్29,ప్రజాజ్యోతి



తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. చివరి రోజు సద్దుల బతు కమ్మ సందర్భం గా జగి త్యాల పట్టణం 4వ వార్డులో క్యాదాసు నవీన్ తాజా మాజీ కౌన్సి లర్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించగా మహిళలంతాఒక్కచోటచేరిఆడిపాడుతూ సంబరాలు చేసుకుంటు న్నారు. తీరొక్క పూలతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చారు. మహిళలు 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో' అంటూ ఆడిపాడుతు న్నారు.మహిళలంతా సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ ఆడుతు న్నారు.సందర్భంగా మహిళలు కోలలు ఆడుతూ ఆనందం వ్యక్తం చేశారు.

## స్థానిక" సమరానికి..

(మొదటిపేజీ తరువాయి)

కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ పీఠాలపై కాషాయ జెండా ఎగరేసి తీరుతాం" అని స్పష్టం చేశారు. ఆసియా కప్, ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లలో ఇండియా ఘన విజయం సాధించినట్లుగానే రేపు జరగబోయే కరీంనగర్ పల్లె లీగ్ (కేపీఎల్ లీగ్), సిరిసిల్ల పల్లె లీగ్ (ఎస్పీఎల్) స్థానిక పోటీల్లోనూ బీజేపీ అభ్యర్థుల గెలుపు తథ్యమన్నారు. పార్టీని నమ్ముకుని ఏళ్ల తరబడి పనిచేస్తున్న నిఖార్సైన బీజేపీ కార్యకర్తలకే ఈసారి ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో టిక్కెట్లు ఇస్తామని ప్రకటించారు. టిక్కెట్లు ఇవ్వడంతోపాటు గెలిపించుకుని కాషాయ కార్యకర్తల నుదుటిన విజయ తిలకం దిద్దుతామని తెలిపారు. సోమవారం స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. నాటి బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనా వైఫల్యాలవల్ల స్థానిక సంస్థలు పూర్తిగా నిర్వీర్యమైయ్యాయని పేర్కొన్నారు. ఈసారి జరగబోయే ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని గల్లీ గల్లీలోనూ కాషాయ జెండా ఎగరేస్తామన్నారు. అత్యధిక మండల పరిషత్ పీఠాలతోపాటు కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ పీఠాలను సైతం కైవసం చేసి ఈ కొత్త చరిత్రను లిఖించబోతున్నామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి అత్యధిక స్థానాలు సాధించి కాషాయ జెండా సత్తాను చాటాలని ఆకాంక్షించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల

### పత్రిక సమావేశంలో విడుదల చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**జగిత్యాల,సెప్టెంబర్ 29,ప్రజాజ్యోతి**
సోమవారం ఎంపీటీసీ,జడ్పిటిసి గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్సీఈ) రాణికుముదిని వెల్లడించారు.ఈ నేపథ్యంలో జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో తొలి రెండు దశల్లో ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికలు మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఎంపిటిసి, జడ్పిటిసి లకు అక్టోబర్ 23న తొలి విడత 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికలకు తొలి విడత అక్టోబర్ 31న రెండో విడత నవంబర్ 4న మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు.పోలింగ్ పూర్తయిన తర్వాత అదే రోజు గ్రామపంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నవంబర్ 11న ఎంపీటీసీ జడ్పిటిసి ఓట్ల లెక్కింపు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 2025 సెప్టెంబర్ 29 సోమవారం రోజు నుండి మోడ్ అఫ్ నోటిఫికేషన్ అమలులో ఉన్నందున పోస్టర్స్, వాల్ రైటింగ్స్, బ్యానర్లు తొలగింపునకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో 2025 సెప్టెంబర్ 29 సోమవారం రోజు నుండి ఎటువంటి సమావేశాలు నిర్వహించాలన్న తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో వచ్చే ఫిర్యాదులను పరిశీలించేందుకు ప్రత్యేకంగా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండ్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజా గౌడ్, జెడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి, డిపివో మదన్ మోహన్ పాల్గొన్నారు.

## తెలంగాణకే తలమానికంగా కోరుట్లలో కొలువుతీరిన త్రిశక్తి అమ్మ ఆలయంలో తులాభారాలు, అక్షరాభ్యాసాలు



**కోరుట్ల సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి**
తెలంగాణకే తలమానికంగా కోరుట్లలో కొలువు దీరిన త్రిశక్తి అమ్మవారి ఆలయంలో తులాభారాలు,సామూహిక అక్షరా భ్యాసాలు వైభవంగా నిర్వహించగా ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోరుట్ల పట్టణ గణేష్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి అమ్మ వారి ఆలయ%శీ%లో సేవా సమితి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం తులాభారాలు, అక్షర అభ్యాసాలు అంగరంగవైభవంగా కొనసాగాయి. మొట్టమొదటగా జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని వేంపల్లి వెంకటరావు పేట ప్రభుత్వ పాఠశాల ఫిజికల్ డైరెక్టరైన రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన భోగ రాజశేఖర్ - తేజస్విని దంపతుల కుమారుడు షహిష్ణవ్ తులాభారంతో మొదలై కోరిన కోర్కెలు తీర్చే భక్తులకు కొంగుబంగారమైన బెల్లంతో తులాభారాలు చేపట్టి అక్షర అభ్యాసాలు చేయించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు తులాభారం కొంగుబంగారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్, త్రిశక్తి అమ్మ వారి సేవా సమితి సభ్యులు కటుకం గంగారాం, పసులోటి వెంకటేశం, శంకర్, చింత కృష్ణ, చింత లక్ష్మీనారాయణ, గోపాల్, కటుకం రాజశేఖర్, కట్ట ప్రవీణ్ తదితరులలతో పాటు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని త్రిశక్తి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

# స్థానిక సంస్థల పోరు..రిజర్వేషన్లు ఖరారు

### గెజిట్ విడుదల చేసిన అధికారులు

**కొడిమ్యాల,సెప్టెంబర్ 29,(ప్రజాజ్యోతి):**
కొడిమ్యాల మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని 12 ఎంపీటిసి స్థానాలు,24 సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు అధికారులు ఖరారు చేశారు.రిజర్వేషన్లను బహిర్గత చేయగానే గ్రామాల్లో ఎన్నికల ఆశావహులు ఊపిరి పీల్చుకుంటు న్నారు. కోరుకున్నచోట కోరుకున్న విధంగా రిజర్వేషన్లు వచ్చినవారు సంబరపడుతుండగా తమకు అనుకూలంగా రిజర్వేషన్లు రాని చోట కొంతమంది నాయకులు నిరాశ చెందడం జరుగుతుంది. గ్రామాల వారీగా రిజర్వేషన్లు ఈ విదంగా ఉన్నాయి ఎంపీటీసీ స్థానాలకు గాను రిజర్వేషన్లు




బీసీ జనరల్ తిప్పాయపల్లి,గౌరాపూర్,నల్లగొండ, బీసీ మహిళా పూడూర్,చెప్యాల, ఎస్సీ మహిళా, హిమ్మత్ రావుపేట ఎస్సి జనరల్, కొడిమ్యాల-2,నాచుపల్లి, అన్ రిజర్వడ్ మహిళ, తిర్మలాపూర్, కొడిమ్యాల-1, అన్ రిజర్వడ్ జనరల్, కోనాపూర్, కొడిమ్యాల-3 సర్పంచ్ స్థానాలకు గాను రిజర్వేషన్లు, బీసీ జనరల్ కొడిమ్యాల, నమిలి కొండ,గౌరాపూర్, శనివారం పేట, తిప్పాయపల్లి,

**బీసీ మహిళ**
అప్పారావుపేట,చెప్యాల, చింతల్లపల్లి, హిమ్మత్ రావుపేట,కోనాపూర్,

**ఎస్సి జనరల్**
నాచుపల్లి,రామకిష్టాపూర్,సూరంపేట, ఎస్సి మహిళ, నర్సింహులపల్లె,తిర్మలాపూర్ ఎస్టీ జనరల్, గంగారాం తండా అన్ రిజర్వడ్ జనరల్, డబ్బు తిమ్మయపల్లి, రాంసాగర్, పూడూర్, శ్రీరాము లపల్లి అన్ రిజర్వడ్ మహిళ దమ్మయిపేట, కొండాపూర్,నల్లగొండ,తుర్కాసినగర్